బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ | ఆదివారం జూన్ 28 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## నేటి నుంచి పల్స్ పోలియో

- ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్యశాఖ సూచన

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో సుమారు 40.97 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు 52.04 లక్షల బీవోపీవీ టీకా డోసులను అన్ని జిల్లాలకు ఇప్పటికే సరఫరా చేసినట్లు వెల్లడించారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి టీకాలు అందించనున్నారు. అదనంగా జూలై 1న కూడా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మిగితా 2వ పేజీలో

ఇస్రో 'సెమీ-క్రయోజెనిక్'

# ప్రయోగం విజయవంతం!

**తదుపరి తరం రాకెట్ ఇంజిన్ విడిభాగంపై కీలకమైన గ్రౌండ్ హాట్ టెస్ట్ పూర్తి**

**భారీ బరువులను మోసుకెళ్లే 'హెవీ లిఫ్ట్ లాంచ్ వెహికల్' దిశగా మరో ముందడుగు**

**మహేంద్రగిరి ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో అద్భుత ఘట్టం**

**పరీక్షలో అత్యంత శక్తివంతమైన 175 టన్నుల థ్రస్ట్ (చోదక శక్తి) నమోదు**

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తన పరిశోధనల్లో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. భవిష్యత్తులో అంతరిక్షంలోకి భారీ బరువులను, ఉపగ్రహాలను మోసుకెళ్లే తదుపరి తరం (నెక్స్ట్ జనరేషన్) రాకెట్ ఇంజిన్ అభివృద్ధిలో ఇస్రో శాస్త్రవేత్తలు కీలక విజయాన్ని అందుకున్నారు. రాకెట్ ఇంజిన్ విడిభాగానికి సంబంధించిన అత్యంత సంక్లిష్టమైన గ్రౌండ్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. దేశీయ అంతరిక్ష రంగంలో ప్రధాన హెవీ లిఫ్ట్ లాంచ్ వెహికల్ (భారీ వాహక నౌక) సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ఈ విజయవంతమైన ప్రయోగం ఒక మైలురాయిగా నిలవనుంది.

**మహేంద్రగిరిలో 'హాట్ టెస్ట్'**

తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (క్ష్మీక్ష్మజ) వేదికగా ఈ అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. కాంప్లెక్స్‌లోని ప్రతిభావంతులైన



ఇంజినీర్లు ఈ నెల 24వ తేదీన 'సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్ పవర్ హెడ్ టెస్ట్ ఆర్టికల్' (ౡుూూ)కు సంబంధించిన 'హాట్ టెస్ట్'ను విజయవంతంగా నిర్వహించారు.

ఇంజిన్ పనితీరు, దాని ఒత్తిడి తట్టుకునే సామర్థ్యాలను పరిశీలించేందుకు ఈ గ్రౌండ్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడింది. ఈ పరీక్షా సమయంలో ఊహించిన విధంగానే అత్యంత శక్తివంతమైన 175 టన్నుల థ్రస్ట్ (చోదక శక్తి) నమోదైనట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. సెమీ-క్రయోజెనిక్ ప్రత్యేకత ఏమిటి? ప్రస్తుతం వాడుకలో ఉన్న క్రయోజెనిక్ ఇంజిన్లతో పోలిస్తే సెమీ-క్రయోజెనిక్ సాంకేతికత మరింత లాభదాయకమైనది మరియు శక్తివంతమైనది. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ బరువున్న ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడానికి దోహదపడుతుంది. ఇస్రో హెవీ లిఫ్ట్ లాంచర్లలో ఈ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ఇంజిన్ విడిభాగాల సమన్వయం, ప్రొపెల్లెంట్ ప్రవాహం మరియు పవర్ హెడ్ వ్యవస్థల స్థిరత్వాన్ని ఈ పరీక్ష ద్వారా శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే ప్రతిష్టాత్మక భారీ అంతరిక్ష ప్రయోగాలకు ఈ విజయవంతమైన పరీక్ష బలమైన మిగితా 2వ పేజీలో

# సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- రైతులకు నష్టం లేకుండా తాజా మార్కెట్ ధరలకే భూసేకరణ చేపట్టాలి
- రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలి
- వచ్చే వారంలోనే పొట్లాపూర్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం
- పాత అవార్డుల ఉపసంహరణ.. రైతులకు న్యాయమైన పరిహారానికి గ్రీన్ సిగ్నల్

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ములుగు జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, రైతులకు శాశ్వత సాగునీరు అందించేలా చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్, పొట్లాపూర్ ప్రాజెక్టులతో పాటు జిల్లాలో కొనసాగుతున్న అన్ని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో ములుగు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అభివృద్ధి పనులపై ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పాత ధరలతో పేచీ.. కొత్త నోటిఫికేషన్‌కు ఆదేశం**

ఈ సందర్భంగా రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు అవసరమైన భూసేకరణపై అధికారులు సమగ్ర నివేదికను మంత్రు లకు సమర్పించారు. కాసిందేవిపేట, ఇంచెర్ల, రామచంద్రాపూర్ గ్రామాల పరిధిలో ఈ ప్రాజెక్టుకు మొత్తం సుమారు 244.23 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 201.03 ఎకరాలకు అవార్డులు జారీ మిగితా 2వ పేజీలో

### దివ్యాంగులకు త్వరలో ఇంటర్ తరగతులు

- హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగుల సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వివాహ ప్రోత్సాహకం రూ.2 లక్షలకు పెంపు.. త్వరలోనే అడ్వైజరీ బోర్డు ఏర్పాటు
- హెలెన్ కెల్లర్ 146వ జయంతి వేడుకల్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వివరాలు 2వ పేజీలో

### తెలంగాణ జలహక్కులను తాకట్టు పెడుతున్నారు

- రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన ప్రభుత్వం..
- మంత్రి ఉత్తమ్‌ను బయటపెట్టి, ఏపీ అధికారితో సీఎం రేవంత్ సీక్రెట్ మీటింగ్ చేయడం సిగ్గుచేటు?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

వివరాలు 2వ పేజీలో

### కేంద్రమంత్రితో ఏం మాట్లాడారో సీఎం రేవంత్ స్పష్టం చేయాలి

- రాష్ట్ర నీటి వాటాపై సమాధానం చెప్పాలి
- నేడు నితిన్ నబిన్ పర్యటన
- నవేలి, గుండ్రేవుల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు 15.9 టీఎంసీల నీటి నష్టం వాటిల్లే ప్రమాదం!
- ఆదివారం రంగారెడ్డి జిల్లాలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం.. మరో 9 జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు
- బీజేపీ నేత రామచందర్ రావు

వివరాలు 2వ పేజీలో


# మహారాష్ట్రలో 'టెట్' పేపర్ లీక్..

**పరీక్షకు 20 గంటల ముందే బయటపడ్డ ప్రశ్నపత్రం.. తీవ్ర దుమారం**

**నీట్ ఉదంతం మరువక ముందే మరో భారీ కుంభకోణం**

**మహారాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాల నిప్పులు.. 'పేపర్ లీక్ ప్రభుత్వం' అని కాంగ్రెస్ విమర్శ**

**ముగ్గురి అరెస్ట్.. రూ.1.5 కోట్లకు బేరం.. రంగంలోకి ప్రత్యేక 'సిట్'**




బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

మహారాష్ట్రలో పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ పరంపర కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నీట్ యూజీ' పేపర్ లీకేజీ ఉదంతం మరువక ముందే, తాజాగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ – ుజు) ప్రశ్నపత్రం లీక్ కావడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆదివారం (జూన్ 28) జరగాల్సిన ఈ పరీక్షకు కేవలం 20 గంటల ముందే ప్రశ్నపత్రం లీక్ అయినట్లు స్పష్టమవడంతో మహారాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎగ్జామినేషన్ (మీుజజు) పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

థానే జిల్లాలో అసలు ప్రశ్నపత్రాన్ని పోలిన కొన్ని ప్రశ్నలతో కూడిన ఎగ్జామ్ పేపర్ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షం కావడంతో అధికారులు అప్రమత్తమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ లీకేజీల అంశాన్ని అస్త్రంగా చేసుకుని అధికార ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోస్తున్నాయి.

**విఫల ప్రభుత్వానికి ఇదే గుర్తు: విపక్షాల నిప్పులు**

ఈ తాజా లీకేజీపై మహారాష్ట్ర కాంగ్రెస్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించింది. "బీజేపీ హయాంలో లీక్ కాని పేపర్ అంటూ ఏదీ లేదు.. ఈ ప్రభుత్వం కాస్తా 'పేపర్ లీక్ ప్రభుత్వం'గా మారిపోయింది" అని దుయ్యబట్టింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం అధికార పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ.. "మరో పరీక్ష పేపర్ లీక్ అయింది. వీరు పరీక్షలనూ వదలడం లేదు, గుడులనూ వదలడం లేదు.. అన్ని చోట్లా దోచుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు. హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ఈ గందరగోళానికి ప్రభుత్వ అసమర్థతే కారణమన్నారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ స్పందిస్తూ, పేపర్ లీక్‌లు ఈ విఫల ప్రభుత్వానికి గుర్తింపుగా (ట్రేడ్‌మార్క్‌గా) మారాయని ఎద్దేవా చేశారు.

**సంఖ్యల్లో 'టెట్' పరీక్ష గందరగోళం**

మొత్తం అభ్యర్థులు: 4.28 లక్షల మంది
పరీక్షా కేంద్రాలు: రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రాలు
లీక్ సమయం: పరీక్షకు 20 గంటల ముందే లీక్
గతంలో: 2025లోనూ కొల్హాపూర్‌లో టెట్ పేపర్ లీక్

**ముగ్గురు నిందితుల అరెస్ట్.. 'సిట్' ఏర్పాటు**

టెట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో పోలీసులు వేగంగా స్పందించి భివండీలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఈ ముఠా, ప్రశ్నపత్రం కావాల్సిన వారి నుంచి ఏకంగా రూ.1.5 కోట్లు డిమాండ్ చేసినట్లు విచారణలో తేలింది. నిందితుల నుంచి పోలీసులు నాలుగు సెట్ల ప్రశ్నపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అవి అసలైన ప్రశ్నపత్రాలేనని ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. నిందితుల్లో ఒకరు హర్యానాకు చెందిన వ్యక్తి కాగా, మిగతా ఇద్దరు బీహార్‌కు చెందినవారిగా గుర్తించారు. ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (ాక్ష్మీ) ఏర్పాటు చేసింది.



### 'వీబీ-జీ రామ్‌జీ' చట్టాన్ని అంగీకరించేది లేదు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కేంద్ర చట్టంపై ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు!
- జూలై 2న జరిగే కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం
- రైతులు, కూలీలకు నష్టం చేస్తే సొంతంగా 'రాష్ట్ర ఉపాధి హామీ పథకం'

**కేంద్ర నిధుల కేటాయింపు విధానంపై మంత్రివర్గ ఉపసంఘం తీవ్ర ఆగ్రహం**

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని' యథాతథంగా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా కేరళ, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం చేస్తామని, మిగితా 2వ పేజీలో



### తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్'..

- రానున్న ఏడు రోజులు విస్తారంగా వర్షాలు!
- తీవ్రమైన ఎండ, ఉక్కపోత నుంచి ప్రజలకు ఉపశమనం..
- ఉత్తర, తూర్పు జిల్లాల్లో అతి భారీ వర్ష సూచన
- రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో ముగిసిన వర్షపాతం కొరత
- ఖమ్మం, వరంగల్ జిల్లాలకు నేడు 'ఎల్లో అలర్ట్'.. గంటకు 40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. మిగితా 2వ పేజీలో

# కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె

- మహేశ్వరం కార్యకర్తల జోష్ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది
- రేవంత్ రెడ్డి 'రెగ్యులర్ సీఎం' కాదు.. ఢిల్లీకి చక్కర్లు కొట్టే 'రెన్యూవల్ సీఎం'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయమైపోయిందని, కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు శిషఁవ: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోంది. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందిరి. మహేశ్వరం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ



మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది శిషఁవ: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్రి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, పార్టీ నేతలు క్యామ మల్లేష్, కార్తీక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు శిషఁవ: ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, కార్తీక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారురి.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ నలుదిశలా ఇప్పుడు ఒకే నినాదం మారుమోగుతోంది. అదే.. 'కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె'" అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వికాసం పోయి, విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కిట్ పోయి కరెంటు కోతలు వచ్చాయని, రైతుబంధు పోయి రాహుల్ బంధు వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పాతర, కుంభకోణాల జాతర సాగుతోందని విమర్శించారు.

?? కేటీఆర్ విసిరిన బహిరంగ సవాల్ (జష్టుశ్రీశ్రీవఅస్త్రవ):

"రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు కోటి 67 లక్షల మంది ఉన్నారు. వీరందరికీ కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు నెలకు రూ. 2,500 చొప్పున ఐదేళ్లకు ఇవ్వాల్సిన రూ. 1,50000 ఖాతాల్లో వేస్తే.. నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటా" అని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు శిషఁవ: వారందరికీ నెలకు రూ. 2500 చొప్పున మిగితా 2వ పేజీలో

# సర్ ప్రక్రియపై అనవసర భయాందోళనలు

- ఓటర్ల జాబితా శుద్ధి రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ; మతంతో ముడిపెట్టడం సరికాదు
- హైదరాబాద్‌లో నివసిస్తున్న వారంతా ఇక్కడే ఓటు నమోదు చేసుకోవాలి
- బెదిరింపులకు భయపడొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులు, బీఎల్ఓలకు బీజేపీ అండగా ఉంటుంది
- 'ఇండియా ఈజ్ ది మదర్ ఆఫ్ డెమోక్రసీ'.. ఓటు హక్కు రక్షణే ధ్యేయం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియ ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా మార్చే అత్యంత కీలకమైన కార్యక్రమమని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు శిషఁవ: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా మార్చే అత్యంత కీలకమైన కార్యక్రమంరి. ఇది కొత్తగా మొదలైన ప్రక్రియ కాదని, గతంలో కాంగ్రెస్ హయాంలోనూ అనేకసార్లు జరిగిందని గుర్తుచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు శిషఁవ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన ముఖ్యాంశాలు

ఇది ఏ ప్రభుత్వానికో, రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, పూర్తిగా ఎన్నికల సంఘం నిర్వహించే స్వతంత్ర ప్రక్రియ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు శిషఁవ: ఇది ఏ ప్రభుత్వానికో, ఏ రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదు. ఇది పూర్తిగా భారత ఎన్నికల సంఘం నిర్వహించే రాజ్యాంగబద్ధమైన, స్వతంత్ర ప్రక్రియ.రి. అర్హత ఉన్న ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు.. అర్హత లేని వ్యక్తులు, చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమన్నారు శిషఁవ: ఈ ప్రక్రియలో ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. అర్హత ఉన్న ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కల్పించాలి. అదే సమయంలో అర్హత లేని వ్యక్తులు, చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లు లేదా సరైన ఆధారాలు లేని నమోదులు ఓటర్ల జాబితాలో ఉండకూడదు.రి. బీహార్, వెస్ట్ బెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ాక్ష్మీక్ష్మ ప్రక్రియ తర్వాత అవకతవకలు తొలిగి, పోలింగ్ శాతం పెరిగిందని ఉదాహరించారు శిషఁవ: బీహార్, వెస్ట్ బెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా ాక్ష్మీక్ష్మ తర్వాత పోలింగ్ శాతం పెరిగింది., దీనికి ప్రధాన కారణం ఓటర్లలో పెరిగిన అవగాహన, చైతన్యం. అలాగే అనేక అవకతవకలు తొలగించబడ్డాయి. డూప్లికేట్ ఓట్లు తొలగించబడ్డాయి. చనిపోయిన వారి పేర్లు తొలగించబడ్డాయి.రి.

**'ఓల్డ్ సిటీ'లో ఎంఐఎం బెదిరింపులు – ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా:**

"ఓల్డ్ సిటీలో ఎంఐఎం నాయకులు బిఎల్ఓ లను బెదిరిస్తూ, ఇంటింటికీ మిగితా 2వ పేజీలో

# దివ్యాంగులకు త్వరలో ఇంటర్ తరగతులు

- హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగుల సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వివాహ ప్రోత్సాహకం రూ.2 లక్షలకు పెంపు.. త్వరలోనే అడ్వైజరీ బోర్డు ఏర్పాటు
- హెలెన్ కెల్లర్ 146వ జయంతి వేడుకల్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**బలగం టీవి, హైదరాబాద్**

"వైకల్యం విజయానికి అడ్డంకి కాదు... ఆత్మవిశ్వాసం లేకపోవడమే అసలైన అడ్డంకి. శరీరానికి పరిమితులు ఉండొచ్చు... కానీ సంకల్పానికి ఎలాంటి పరిమితులు ఉండవు" అని దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రపంచానికి పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన హెలెన్ కెల్లర్ 146వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేవలం 19 నెలల వయసులో చూపు, వినికిడి కోల్పోయినా హెలెన్ కెల్లర్ తన సంకల్పబలంతో ప్రపంచ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. దృష్టి-శ్రవణ వైకల్యం ఉన్న తొలి డిగ్రీధారిణిగా చరిత్ర సృష్టించి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దివ్యాంగులను సమాజ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచామని, స్కూటీలు, సహాయక పరికరాల పంపిణీ ద్వారా రెండున్నరేళ్లలో సుమారు 2,000 మంది లబ్ధిదారులకు పారదర్శకంగా సహాయం అందించామని వెల్లడించారు. దివ్యాంగ ఉద్యోగుల బదిలీల కొరకు జీవో నెం.34 తీసుకువచ్చామన్నారు.

దివ్యాంగ విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రాధాన్యమిస్తూ కరీంనగర్, మహబూబ్‌నగర్, మిర్యాలగూడలో ప్రస్తుతం పదో తరగతి వరకు ఉన్న ప్రత్యేక పాఠశాలలను త్వరలో ఇంటర్మీడియట్ వరకు విస్తరించనున్నట్లు ప్రకటించారు. అలాగే దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి త్వరలోనే 'అడ్వైజరీ బోర్డు' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ కీలక నిర్ణయాలు:**

పెన్షన్ పెంపు: దివ్యాంగుల పెన్షన్‌ను ప్రస్తుతం ఉన్న రూ.4,000 నుంచి రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్లు: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దివ్యాంగులకు వారి కోటా ప్రకారం ప్రాధాన్యతనిస్తూ ఇళ్ల కేటాయింపులు జరుగుతాయి.

జావేద్ అబిద్ విగ్రహం: వికలాంగుల హక్కుల పోరాట యోధుడు జావేద్ అబిద్ విగ్రహాన్ని త్వరలోనే కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తారు.

**"మీ సమస్యలు నా కుటుంబ సమస్యలే"**

దివ్యాంగుల కష్టాలు తనకు బాగా తెలుసని, తాను కూడా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని మంత్రి అడ్లూరి భావోద్వేగానికి లోనయ్యారు. "మీకు మంత్రిగా కాదు... మీ కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటాను. మీ సమస్యల పరిష్కారం నా బాధ్యత" అని హామీ ఇచ్చారు. గత పాలకులు పదేళ్లపాటు దివ్యాంగుల సమస్యలను పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం మాత్రం వారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.

**ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థులతో కలిసి భోజనం**

ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న ప్రతిభావంతులైన పలువురు దివ్యాంగ విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు అందజేశారు. "మీరు జాలి కోరే వారు కాదు... అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించే ప్రతిభావంతులు. ఈ రోజు బెంచ్‌పై కూర్చున్న విద్యార్థే రేపు జిల్లా కలెక్టర్ కావచ్చు" అని ఉద్బోధించారు. అనంతరం దివ్యాంగా విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సంచాలకురాలు శైలజ, వివిధ దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పాత అవార్డులో నిర్ణయించిన పరిహారం ప్రస్తుత పరిస్థితులకు ఏమాత్రం అనుగుణంగా లేదని, అందువల్ల రైతులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలిపారు. రైతులు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా న్యాయమైన పరిహారం చెల్లిస్తే భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. 2020-21లో జారీ చేసిన పాత భూసేకరణ అవార్డును వెంటనే ఉపసంహరించి, తాజా మార్కెట్ విలువల ఆధారంగా కొత్త అంచనాలు రూపొందించి తక్షణమే తాజా భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

సాగునీరు: రామప్ప--లక్నవరం ప్రాజెక్టు పూర్తయితే రామప్ప చెరువు నుంచి లక్నవరం చెరువుకు గ్రావిటీ ద్వారా నీటి తరలింపు సాధ్యమవుతుంది. దీనివల్ల సుమారు 8,700 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

తాగునీరు పర్యాటకం: మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర సందర్భంగా తాగునీటి అవసరాలు తీర్చడంలోనూ, లక్నవరం పర్యాటకాభివృద్ధికి కూడా ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

రెండేళ్లలో పూర్తి కావాలి..

రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా పక్కా కార్యాచరణ రూపొందించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పొట్లాపూర్ ప్రాజెక్టు పనులను మరింత ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని, వచ్చే వారంలోనే శంకుస్థాపన జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

జూన్ జిల్లాలో కొనసాగుతున్న అన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, ప్రతి ప్రాజెక్టు పురోగతిపై క్రమం తప్పకుండా సమగ్ర నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఎన్‌సీని మంత్రులు ఆదేశించారు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు.

# తెలంగాణ జలహక్కులను తాకట్టు పెడుతున్నారు

**రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన ప్రభుత్వం..**
**మంత్రి ఉత్తమ్‌ను బయటపెట్టి, ఏపీ అధికారితో సీఎం రేవంత్ సీక్రెట్ మీటింగ్ చేయడం సిగ్గుచేటు?**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ జలహక్కులను రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి వల్ల రాష్ట్ర ప్రయోజనాలు ప్రమాదంలో పడుతున్నాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని చారిత్రక ఒప్పందంగా అభివర్ణించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు అన్నారు. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్రకు ఎగువన నవలి రిజర్వాయర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుండ్రేవుల ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మితమవుతున్న ప్రాజెక్టుల వల్ల తుంగభద్ర జలాలు నిల్వ చేయబడితే శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోతుందని, దాని ప్రభావం కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, ఇంజనీరింగ్ అధికారులను బయటే ఉంచారని ఆరోపించిన హరీశ్‌రావు, ఆ సమావేశంలో జరిగిన చర్చల వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.కృష్ణా, గోదావరి జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఆర్డీఎస్ ప్రాజెక్టుకు రావాల్సిన 15.9 టీఎంసీల వాటాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

గోదావరి జలాల్లో తెలంగాణకు 968 టీఎంసీల నికర కేటాయింపులు ఉన్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 830 టీఎంసీలకు అనుమతులు సాధించామని హరీశ్‌రావు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.

సమ్మక్క సాగర్, వార్ధ, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టుల డీపీఆర్‌లు పెండింగ్‌లో ఉండగా, నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణకు నష్టం కలిగించే ఎలాంటి నిర్ణయాలను బీఆర్ఎస్ సహించబోదని స్పష్టం చేశారు.రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన జలవివాదాలపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని, ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన చర్చలను శాసనసభలో ఉంచి సమగ్రంగా చర్చించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అలాగే కర్ణాటకలో నిర్మితమవుతున్న ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్ జల వినియోగ విధానంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, తెలంగాణకు సంబంధించిన నీటి హక్కులను కాపాడేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# కేంద్రమంత్రితో ఏం మాట్లాడారో సీఎం రేవంత్ స్పష్టం చేయాలి

**బీజేపీ నేత రామచందర్ రావు**

**బలగం టీవి, హైదరాబాద్**

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో జరిపిన భేటీలో ఏయే ప్రాజెక్టుల గురించి చర్చించారో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని బీజేపీ నాయకులు ఎన్. రామచందర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన న్యాయమైన నీటి వాటాపై రేవంత్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.

రాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న పలు ప్రాజెక్టుల వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రామచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు శిషేవ: కర్ణాటకలో ప్రతిపాదిత 35 టీఎంసీల నవలి రిజర్వాయర్, ఏపీలోని 20 టీఎంసీల గుండ్రేవుల ప్రాజెక్టు కారణంగా రాష్ట్రానికి రావాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటాపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.రి. నవలి రిజర్వాయర్: కర్ణాటక రాష్ట్రంలో ప్రతిపాదించిన 35 టీఎంసీల నవలి రిజర్వాయర్ శిషేవ: కర్ణాటకలో ప్రతిపాదిత 35 టీఎంసీల నవలి రిజర్వాయర్, ఏపీలోని 20 టీఎంసీల గుండ్రేవుల ప్రాజెక్టు కారణంగా రాష్ట్రానికి రావాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటాపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.రి,

గుండ్రేవుల ప్రాజెక్టు: ఆంధ్రప్రదేశ్ (ఏపీ) పరిధిలోని 20 టీఎంసీల గుండ్రేవుల ప్రాజెక్టుల కారణంగా శిషేవ: కర్ణాటకలో ప్రతిపాదిత 35 టీఎంసీల నవలి రిజర్వాయర్, ఏపీలోని 20 టీఎంసీల గుండ్రేవుల ప్రాజెక్టు కారణంగా రాష్ట్రానికి రావాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటాపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.రి.. తెలంగాణకు దక్కాల్సిన సుమారు 15.9 టీఎంసీల నీటి వాటాపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు శిషేవ: కర్ణాటకలో ప్రతిపాదిత 35 టీఎంసీల నవలి రిజర్వాయర్, ఏపీలోని 20 టీఎంసీల గుండ్రేవుల ప్రాజెక్టు కారణంగా రాష్ట్రానికి రావాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటాపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.రి.

**28 నుంచి రాష్ట్రంలో నితిన్ నబిన్ విస్తృత పర్యటన:**

బీజేపీ జాతీయ నేత నితిన్ నబిన్ ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు రామచందర్ రావు వెల్లడించారు.

**ఒకేసారి 10 జిల్లాల బీజేపీ కార్యాలయాల ప్రారంభోత్సవం!**

ఈ పర్యటనలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లాలో నూతనంగా నిర్మించిన బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని నితిన్ నబిన్ ప్రారంభించనున్నారని రామచందర్ రావు తెలిపారు శిషేవ: ఆదివారం రంగారెడ్డి జిల్లాలో బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించడంతోపాటు, మరో 9జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారురి. దీనితో పాటే సమాంతరంగా రాష్ట్రంలోని మరో 9 జిల్లాలకు సంబంధించిన బీజేపీ పార్టీ కార్యాలయాలను కూడా ఆయన వర్చువల్ (డిజిటల్) విధానం ద్వారా ఒకే వేదికపై నుండి ప్రారంభించనున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు శిషేవ: ఆదివారం రంగారెడ్డి జిల్లాలో బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించడంతోపాటు, మరో 9జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

# సర్ ప్రక్రియపై అనవసర భయాందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి సర్వే చేయవద్దని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం వస్తోంది శిషేవ: ప్రత్యేకంగా ఓల్డ్ సిటీలో వీక్ష్మీవీ నాయకులు దీఊలను బెదిరిస్తూ, ఇంటింటికీ వెళ్లి సర్వే చేయవద్దని, తమ ద్వారా మాత్రమే ఫార్ములు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం వస్తోంది.రి. మజ్లిస్ పార్టీ కనుసైగల్లో ఞక్ష్మీక్ష్మ ప్రక్రియ నడవాలనుకుంటే సాధ్యం కాదు. ఎమ్మెల్యేలు, మంత్రులు, చివరికి సీఎం ఒత్తిడి తెచ్చినా ప్రభుత్వ ఉద్యోగులు, దీఊలు భయపడకుండా నిష్పక్షపాతంగా విధి నిర్వహణ చేయాలి; మీకు తెలంగాణ ప్రజలతో పాటు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది శిషేవ: అది ఎమ్మెల్యే కావచ్చు, మంత్రి కావచ్చు, ముఖ్యమంత్రి కావచ్చు --- ఎవరైనా ఒత్తిడి తెచ్చినా మీరు మీ విధి నిర్వహించాలి. మీకు తెలంగాణ ప్రజలు అండగా ఉంటారు. భారతీయ జనతా పార్టీ కూడా అండగా ఉంటుంది.రి" - కిషన్ రెడ్డి

దురదృష్టవశాత్తు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ప్రక్రియపై అనవసర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని కేంద్రమంత్రి మండిపడ్డారు శిషేవ: దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఈ ఞక్ష్మీక్ష్మ ప్రక్రియపై అనవసర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి., ప్రజలను చైతన్యం పరచాల్సింది పోయి, ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.రి. హైదరాబాద్‌లో రోహింగ్యాలు, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులకు ఓటర్ ఐడీలు, ఆధార్, రేషన్ కార్డులు ఉన్నాయనే విషయాలు గతంలో అనేక కేసుల ద్వారా బయటపడ్డాయని గుర్తుచేశారు శిషేవ: హైదరాబాద్‌లో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారు, పాకిస్తాన్ నుంచి అక్రమంగా వచ్చినవారు ఉన్నారనే విషయాలు గతంలో అనేక కేసుల ద్వారా బయటపడ్డాయి., వారిలో చాలామందికి ఓటర్ ఐడీలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు కూడా ఉన్నాయనే విషయాలు వెలుగులోకి వచ్చాయి.రి. ఈ వాస్తవాలను పక్కనబెట్టి, ఓటర్ల జాబితా శుద్ధిని అడ్డుకోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా కొన్ని వర్గాలను రెచ్చగొడుతూ, ఞక్ష్మీక్ష్మ ప్రక్రియను మతంతో, పౌరసత్వంతో ముడిపెట్టడం అత్యంత ఆందోళనకరమని ధ్వజమెత్తారు శిషేవ: ముఖ్యమంత్రి స్వయంగా కొన్ని వర్గాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఞక్ష్మీక్ష్మ ప్రక్రియను మతంతో ముడిపెట్టడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా తప్పు., ఇటీవల దీనిని పౌరసత్వంతో కూడా ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా తప్పుడు ప్రచారం.రి.

హైదరాబాద్‌లో ఓటు ఉంటే సొంత గ్రామాల్లో పింఛన్ రాదని, రేషన్ కార్డు, భూమి పోతాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను భయపెడుతోందని, ఇది ముమ్మాటికీ అసత్య ప్రచారమని కిషన్ రెడ్డి కొట్టిపారేశారు శిషేవ: హైదరాబాద్‌లో ఓటు ఉంటే గ్రామంలో పింఛన్ రాదు, రేషన్ కార్డు రాదు, భూమి పోతుంది, సంక్షేమ పథకాలు నిలిచిపోతాయి అని ప్రజల్లో మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అసత్య ప్రచారం., "మీ ఓటు గ్రామంలో లేకపోతే మీ సంక్షేమ పథకాలు పోతాయి, మీ భూమి పోతుంది, మీ పెన్షన్ పోతుంది" అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది.రి. ఓటర్ల జాబితాలో పేరు ఎక్కడ ఉందనే అంశానికి, సంక్షేమ పథకాల అర్హతకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న పేదలు, రైతులు, రైతు కూలీలు, చేతివృత్తుల వారు, వ్యాపారులు ఎవరూ ఈ బెదిరింపులకు లొంగవద్దని పిలుపునిచ్చారు

## నేటి నుంచి పల్స్ పోలియో

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి టీకా వేయించాలని విజ్ఞప్తి చేశారు.

## 'వీబీ-జీ రామ్‌జీ' చట్టాన్ని అంగీకరించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని కూడా ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలకు గండికొట్టే ఈ చట్టానికి తెలంగాణ ప్రభుత్వం తలవంచబోదని, అవసరమైతే ప్రత్యేకంగా 'రాష్ట్ర ఉపాధి హామీ పథకాన్ని' తీసుకువస్తామని ప్రకటించారు. శనివారం సచివాలయంలో వీబీ-జీ రామ్‌జీ చట్టంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ (మంత్రివర్గ ఉపసంఘం) ప్రజాసంఘాల ప్రతినిధులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క స్వయంగా హాజరుకాగా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఉపాధి హామీ) నిర్వీర్యం చేస్తూ, రాష్ట్రాల అధికారాలను హరిస్తున్న వీబీ-జీ రామ్ జీ చట్టం దేశ సమాఖ్య స్ఫూర్తిపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. గ్రామీణాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రను తగ్గించాలనే కుట్రతోనే కేంద్రం ఈ చట్టాన్ని తెస్తోందని ఆరోపించారు. దీనిపై కర్ణాటక, కేరళ ముఖ్యమంత్రులను సంప్రదించి, ఉమ్మడిగా న్యాయపరమైన, రాజకీయ కార్యాచరణను ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు.

సొంత చట్టం: కేంద్ర చట్టానికి ప్రత్యామ్నాయంగా తెలంగాణ ప్రభుత్వం సొంతంగా ఉపాధి హామీ చట్టాన్ని తేవాలి.

200 రోజుల పని: కేంద్రం ప్రతిపాదిస్తున్న 60 రోజుల పరిమితిని పూర్తిగా వ్యతిరేకిస్తూ, ప్రతీ గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల పని కల్పించాలి.

న్యాయమైన వేతనాలు: చట్టబద్ధమైన కనీస వేతనాలు ఎక్కడా తగ్గకుండా కూలీలకు చెల్లించాలి.

తెలంగాణపై వేల కోట్ల అదనపు భారం!

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 60:40 నిధుల భాగస్వామ్య పద్ధతి వల్ల తెలంగాణ రాష్ట్రంపై వేల కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక, చట్టపరమైన అంశాలను రాష్ట్ర న్యాయశాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని తెలిపారు.

బాగా పనిచేస్తూ ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించేలా కేంద్రం రూపొందించిన నిధుల కేటాయింపు విధానం అత్యంత అన్యాయమని మంత్రి విమర్శించారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సమగ్ర సూచనలు పంపినప్పటికీ, వాటిని కేంద్రం పూర్తిగా విస్మరించడం బాధాకరమని అన్నారు. ఈ వివాదాస్పద చట్టంపై జూలై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి దానకిశోర్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్'..

(మొదటి పేజీ తరువాయి)

రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడినప్పటికీ.. తాజాగా ఇవి చురుగ్గా కదులుతున్నాయని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది.

రాష్ట్రవ్యాప్తంగా వర్షసూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీచేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు ఇలాగే కొనసాగుతాయని పేర్కొన్నది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు (ప్రత్యేక బాక్స్ ఐటమ్):

ఎల్లో అలర్ట్ జిల్లాలు: ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 'ఎల్లో అలర్ట్' జారీ అయ్యింది.జల్లులు పడే ప్రాంతాలు: హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాలు.

వర్షం కురిసే సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

భాగ్యనగరంలో మేఘావృతం.. రాత్రికి భారీ వర్షం!

ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉండటంతో గత కొన్ని రోజులుగా వేధిస్తున్న ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత నగరంలో తేలికపాటి జల్లులతో వర్షం ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత దాని తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ముఖ్యంగా రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ప్రయాణాలు ఉంటే ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

# కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె

(మొదటి పేజీ తరువాయి)

ఐదేళ్లకు ఇవ్వాల్సిన లక్షా 50 వేలు వేస్తే.. శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తా.. అని సవాల్ చేస్తున్నారి.

**అబద్ధాల 'గ్యారెంటీ కార్డు'.. హిట్లర్ పాలన!**

అసెంబ్లీ ఎన్నికల్లో లెక్కలేనన్ని అబద్ధాలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రజనీకాంత్‌ను మించిన డైలాగులు కొడితే, భట్టి విక్రమార్క కమల్ హాసన్‌ను మించి యాక్టింగ్ చేశారని విమర్శించారు. వారు ఇచ్చిన గ్యారెంటీ కార్డు ఇప్పుడు రెండున్నరేళ్లయినా నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాకుండా పోయిందని దెయ్యబట్టారు. తనకు హిట్లరే ఆదర్శమని రేవంత్ స్వయంగా ఒప్పుకున్నాడని, అందుకే ఆయన పేరు ఇకపై 'హిట్లర్ రెడ్డి' అని కేటీఆర్ సంబోధించారు శిషేవ: తనకు హిట్లరే ఆదర్శం అని రేవంతే స్వయంగా ఒప్పుకున్నడు, అందుకే ఆయన పేరు.. ఇక నుంచి హిట్లర్ రెడ్డిరి. రేవంత్ రెడ్డి ఒక రెగ్యులర్ సీఎం కాదని, కేవలం ఒక 'రెన్యూవల్ సీఎం' మాత్రమేనని, అందుకే ఆయన రెండున్నరేళ్లలో 72 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారని ఆరోపించారు శిషేవ: రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యూవల్ సీఎం , కేసీఆర్ గారు 72 వేల కోట్లు రైతుల ఖాతాలో వేస్తే.. రేవంత్ రెడ్డి 30 నెలల్లో 72 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టారు. రి. తెలంగాణ నుంచి వేల కోట్లు ఢిల్లీకి పోతున్నాయే తప్ప రాష్ట్రానికి పైసా తిరిగి రావడం లేదన్నారు.

**అప్పులపై అబద్ధాలు.. కేసీఆర్ గారి దార్శనికత**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ సాధించిన నాడు అప్పు రూ. 72 వేల కోట్లు ఉంటే, పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసింది కేవలం రూ. 2 లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని, అంటే ఏడాదికి సగటున రూ. 28 వేల కోట్లు మాత్రమేనని వివరించారు శిషేవ: తెలంగాణ సాదించిన నాడు రాష్ట్రంపై అప్పు రూ. 72 వేల కోట్లు, పదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ. 2 లక్షల 80 వేల కోట్లు, అంటే సంవత్సరానికి 28 వేల కోట్లు మాత్రమేరి. కేసీఆర్ గారు అప్పు చేసి 1,020 గురుకుల పాఠశాలలు నిర్మించారని, రూ. లక్ష కోట్లతో కరెంట్ కష్టాలు తీర్చారని, కళ్యాణ లక్ష్మి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, రూ. 72 వేల కోట్ల రైతుబంధు, రూ. 30 వేల కోట్ల రుణమాఫీ వంటి చారిత్రాత్మక పనులు చేశారని గుర్తుచేశారు శిషేవ: కేసీఆర్ గారు అప్పుచేసి 1020 గురుకుల పాఠశాలలు పెట్టారు, లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఆరు దశాబ్దాల కరెంట్ కష్టాలను తీర్చారు, కళ్యాణ లక్ష్మి ద్వారా 14 లక్షల మంది ఆడబిడ్డలకు లక్ష రూపాయలిచ్చి మేనమామలా పెళ్ళి చేశారు, 30 వేల కోట్లకు పైగా ఖర్చుచేసి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పూర్తిచేశారు, 72 వేల కోట్ల రూపాయలు 70 లక్షల మంది రైతుల ఖాతాలో వేశారు, 30 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేశారురి. కానీ రేవంత్ రెడ్డి రెండున్నరేళ్లలో నాలుగు లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఆరోపించారు. నిన్న హైదరాబాద్ వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఆశ్చర్యపోయి, కేసీఆర్ దార్శనికతను ఫోన్ చేసి మరీ కొనియాడారని కేటీఆర్ వెల్లడించారు శిషేవ: మేఘాలయ ముఖ్యమంత్రీ కాన్రాడ్ కే సంగ్మా నిన్న హైదరాబాద్‌కు వచ్చారు, కేసీఆర్ గారు నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఆశ్యర్యపోయారు, మేఘాలయ సీఎం సంగ్మా నాకు స్వయంగా ఫోన్ చేసి, కేసీఆర్ గారి దార్శనికత అద్భుతమని కొనియాడారురి.

**ఫార్మా సిటీ రద్దు - రియల్ ఎస్టేట్ దందా**

హైదరాబాద్‌ను ప్రపంచ ఫార్మా రాజధానిగా మార్చాలనే సంకల్పంతో, కాలుష్యం లేకుండా 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కేసీఆర్ గారు ఫార్మా సిటీని తలిచారని కేటీఆర్ అన్నారు శిషేవ: ప్రపంచ స్థాయిలో కాలుష్యం లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో జీరో లిక్విడ్ డిస్చార్జ్‌తో కట్టాలని సంకల్పించారు, ఐదు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా హైదరాబాద్ ఫార్మా సిటీకి ఏడేళ్లు కష్టపడి ప్రణాళికలు రచించారురి. రైతులను ఒప్పించి 14 వేల ఎకరాల భూమి సేకరిస్తే, రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశారని మండిపడ్డారు శిషేవ: రైతులను మెప్పించి ఒప్పించి 14 వేల ఎకరాలను మహేశ్వరం, ఇబ్రహింపట్నంలో సేకరించాం, సిఎం రేవంత్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అన్నారురి. భూములు రైతులకు తిరిగి ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాట మార్చి 'ఫ్యూచర్ సిటీ' పేరిట తన తమ్ముళ్లకు, అల్లుళ్లకు ఇస్తూ రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపించారు శిషేవ: ఫార్మా సిటీ రద్దుచేసి, ఆ భూములు తిరిగి రైతులకు ఇస్తామన్నారు, ఆ భూములు వెనక్కి ఇచ్చేది లేదు అని ఇప్పుడు మాట మార్చారు, మొత్తం రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నరు, రేవంత్ తన అల్లుడికి, తమ్ముడికి ఫార్మా భూమిలిస్తా అంటే చట్టం ఒప్పుకోదురి. బీఆర్ఎస్ కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలని, ప్రతి బూత్‌లో పార్టీ మెజారిటీ సాధించేలా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్.**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని డిఎంహెచ్వో డాక్టర్ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్ మాట్లాడుతూ జిల్లాలో 0--5 సంవత్సరాల వయస్సు గల 41147మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ద్వారా 41 మొత్తం 358 పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటల నుండి కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు.ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే సిరిసిల్ల బస్ స్టాండ్‌లో ప్రత్యేక పోలియో బూత్ ఏర్పాటు చేసి ప్రయాణికుల చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ పరిసరాల్లోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు సహకరించాలని కోరారు. పోలియో నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకే పిల్లలను పంపాలని రామోజీపేట్ గ్రామ పంచాయతీ తీర్మానం

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని రామోజీపెట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చొప్పరి భూమయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో పిల్లలను విద్యాబ్యాసం కోసం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే పంపాలని ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపవద్దని తీర్మానం చేశారు.ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలందరూ సహకరించగలరని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు



## వేములవాడలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు

**--ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, వేములవాడ :**

వేములవాడ పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలకు ఎలాంటి కీడు, అనర్థాలు కలగకుండా గ్రామదేవతలు, కులదేవతలకు ప్రతి ఏడాది బోనాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు నిండాలని, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బోనాల మహోత్సవంలో తమను భాగస్వాములను చేసిన ముదిరాజ్ కుల సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం

**బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబు**




**బలగం టీవీ, వేములవాడ:**

భారతీయ జనతా పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తకు అరుదైన గౌరవం దక్కింది.ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్,పార్టీ సీనియర్ నాయకుడు రేగుల సంతోష్ బాబును బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధిష్ఠానం నియమించింది.శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు సూచనల మేరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులను ప్రకటించారు.ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబుకు బాధ్యతలు అప్పగించారు.పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, ప్రజల సమస్యలపై స్పందిస్తూ, సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న సంతోష్ బాబుకు ఈ బాధ్యతలు అప్పగించడం ఆయన సేవలకు పార్టీ ఇచ్చిన గుర్తింపుగా కార్యకర్తలు అభివర్ణిస్తున్నారు.సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమశిక్షణ,అంకితభావంతో ఎదిగిన ఆయనకు ఈ పదవి దక్కడం జిల్లాలోని బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ లతో పాటు నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు రేగుల సంతోష్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓబీసీ మోర్చా మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు సమర్థవంతంగా పనిచేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై పూర్తి విశ్వాసం ఉంచి ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని పేర్కొన్నారు.పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు,ఓబీసీ వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.ప్రతి కార్యకర్తను కలుపుకొని జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబు నియామకాన్ని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించాయి.ఆయన నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని నాయకులు,కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం..

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**బలగం టీవీ, వేములవాడ :**

ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శుక్రవారం వేములవాడ పట్టణంలోని వేములవాడ రూరల్ మండల మరియు పట్టణ పరిధికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలు చట్టబద్ధంగా జరిగేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాలను సేకరించి దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేయించాలన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..

ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారం ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి వేములవాడ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసత్యపు ఆరోపణలో చేస్తున్నారని అన్నారు.. అనునిత్యం అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో

# పాలన మరింత చేరువ




**-పకడ్బందీగా భవిష్యత్తు ప్రణాళికలు రూపకల్పన..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో పాలన ప్రజలకు మరింత చేరువ అయిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు.మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 అంశాలతో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ హాజరుకాగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్చం అందజేసి..

స్వాగతం పలికారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడం, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడమే లక్ష్యంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు జిల్లాలో చేసిన అభివృధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, వివిధ ఫైళ్ల పరిష్కారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంపై జిల్లా యంత్రాంగం రూపొందించిన పీపీటీ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ

పరిశీలించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ..ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను డాక్యుమెంటరీ రూపొందించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి, డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం, రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర పనుల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అభినందించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఆర్ఓ జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వెంకట మాధవ రావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పశువైద్య అధికారి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం



**-బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో ని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, స్కాలర్‌షిప్‌ల పంపిణీలో తీవ్ర జాప్యం కారణంగా వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .

ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యాసంస్థలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందని అన్నారు. విద్యార్థుల చదువుకునే హక్కునే ప్రశ్నార్థకంగా మార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు .

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్. బక్కని వేణు యాదవ్. సదుల శేఖర్. ఎండి సమీర్. ఎండి జుమీర్. నరేష్. రాజు తదితరులు పాల్గొన్నారు

## యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..




**-డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు..**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని, ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు

పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,

యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపు నిచ్చారని, యువత సన్మార్గంలో నడవాలని అన్నారు . ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు .

పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు.యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్ లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని అన్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సీఎం కప్ పేరిట జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేలా కృషి చేశారని అభినందించారు. యువత, విద్యార్థులు ఏదో ఒక హాబీ తో ఉండాలని సూచించారు.

**డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు. అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని, డ్రగ్స్ కు బానిస కావద్దని అన్నారు . యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని అన్నారు . డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని అన్నారు .డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాలు, అన్ని గ్రామాలు మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితం కావాలని పేర్కొన్నారు. ఆ దిశగా పక్కా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ దర్శకుడు, నటుడు కె. భాగ్యరాజ్ కన్నుమూత



## గుండెపోటుతో తుదిశ్వాస.. తమిళ సినీ పరిశ్రమలో విషాదం..

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు, కథా రచయిత కె. భాగ్యరాజ్ (73) గుండెపోటుతో చెన్నైలో కన్నుమూశారు. ఇటీవల నటి ఖుష్బు కుమార్తె వివాహ వేడుకకు గోవాలో హాజరైన ఆయన, అనూహ్యంగా తుదిశ్వాస విడవడం తమిళ సినీ పరిశ్రమను విషాదంలోకి నెట్టింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో జన్మించిన భాగ్యరాజ్ సినీ ప్రయాణాన్ని ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయ దర్శకుడిగా ప్రారంభించారు. అనంతరం దర్శకుడిగా, కథా రచయితగా, నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. మధ్యతరగతి కుటుంబాల జీవనశైలి, సహజమైన సంభాషణలు, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిచ్చే కథలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన, 1980-90 దశకాల్లో తమిళ సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన దర్శకుల్లో ఒకరిగా నిలిచారు.

భాగ్యరాజ్ తన సినీ కెరీర్‌లో 25కు పైగా చిత్రాలకు దర్శకత్వం వహించగా, 75కిపైగా సినిమాల్లో నటించారు. 'ముందానై ముడిచ్చు', 'అంధా 7 నాట్కల్', 'డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్' వంటి చిత్రాలు ఆయనకు చిరస్థాయి గుర్తింపును తీసుకొచ్చాయి. తెలుగు సినీ ప్రేక్షకులకు కూడా ఆయన సుపరిచితుడే. 'కుబేర', '35', 'సీత', 'రెడ్ అలర్ట్', 'మేం వయసుకు వచ్చాం' తదితర చిత్రాల్లో నటించి ఆకట్టుకున్నారు. హిందీలోనూ ఆయన ప్రతిభ చాటుకున్నారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి, జయప్రద ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఆఖ్రీ రాస్తా' చిత్రానికి దర్శకత్వం వహించి విజయాన్ని అందుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు ఎంజీఆర్ సినీ రంగంలో తన వారసుడిగా భాగ్యరాజ్‌ను ప్రశంసించడం విశేషం. భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య ఉన్నారు. ఆయన మరణంతో దక్షిణ భారత సినీ పరిశ్రమ ఒక ప్రతిభావంతుడైన దర్శకుడు, నటుడిని కోల్పోయిందని సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.





# భాగ్యరాజ్‌కు సీఎం విజయ్, రజనీకాంత్ నివాళి

## ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్న తమిళనాడు ప్రభుత్వం

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు, స్క్రీన్‌ప్లే రచయిత కే. భాగ్యరాజ్ శనివారం గుండెపోటుతో చెన్నైలో కన్నుమూసిన నేపథ్యంలో సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు. భాగ్యరాజ్ మృతి పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, సూపర్ స్టార్ రజనీకాంత్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ భార్య పూర్ణిమ, కుమారుడు శంతనుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

తమిళ సినీ పరిశ్రమకు భాగ్యరాజ్ అందించిన విశేష సేవలను గుర్తిస్తూ ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. భాగ్యరాజ్ మరణవార్తతో సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు. అభిమానుల సందర్శనతో ఆయన నివాసం వద్ద విషాద వాతావరణం నెలకొంది. భారతీయ సినీ రంగానికి విశిష్ట సేవలు అందించిన భాగ్యరాజ్ మరణం దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తీరని లోటుగా సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

# భాగ్యరాజ్ మృతి కలచివేసింది: చిరంజీవి

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ నటుడు, దర్శకుడు కె. భాగ్యరాజ్ గుండెపోటుతో మృతి చెందడం సినీ పరిశ్రమను విషాదంలో ముంచెత్తింది. ఆయన మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా తన సంతాపాన్ని తెలియజేశారు.భాగ్యరాజ్ మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, గుండె ఆవేదనతో నిండిపోయిందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ బాధను మాటల్లో వర్ణించలేనని ఆయన అన్నారు."నిన్న కాక మొన్న కూడా గోవాలో కుష్బు కుటుంబ వివాహ వేడుకలో భాగ్యరాజ్‌గారితో కలిసి నవ్వుకుంటూ, జోకులు వేసుకుంటూ, ఫొటోలు దిగాం. ఆయన ఎంతో ఉల్లాసంగా కనిపించారు. ఈరోజు ఉదయం ఆయన మరణ వార్త విని నమ్మలేకపోతున్నాను" అని చిరంజీవి పేర్కొన్నారు. భాగ్యరాజ్ ఒక గొప్ప దర్శకుడు, అసాధారణ స్క్రీన్‌ప్లే రచయిత, ప్రతిభావంతుడైన నటుడని కొనియాడిన ఆయన, భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భాగ్యరాజ్ భార్య పూర్ణిమ, కుమారుడు, కుమార్తెకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. భాగ్యరాజ్ మృతి సినీ పరిశ్రమకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# హీరోల పారితోషికాలే బడ్జెట్‌లకు భారం: దిల్ రాజు

**బలగం టీవి, హైదరాబాద్**



హీరోల పారితోషికాలు భారీగా పెరగడంతో సినీ నిర్మాణ వ్యయాలు అదుపు తప్పుతున్నాయనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నెలకొన్న బడ్జెట్ సమస్యలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా మార్కెట్ పరిస్థితులు, బడ్జెట్ పరిమితుల గురించి తాను హీరోలకు ముందుగానే స్పష్టంగా వివరిస్తానని, తన నిర్మాణ వ్యయాలకు అనుగుణంగా ఉండే హీరోలతోనే సినిమాలు రూపొందిస్తానని దిల్ రాజు తెలిపారు. అగ్ర హీరోలు తమ పారితోషికాలను తగ్గించుకోవడానికి పెద్దగా ఆసక్తి చూపరని ఆయన పేర్కొన్నారు. రెమ్యునరేషన్ తగ్గిస్తే మార్కెట్‌లో తమ ఇమేజ్ దెబ్బతింటుందనే భావన వారిలో ఉందని వెల్లడించారు. రూ.300 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కే చిత్రంలో దాదాపు 35 నుంచి 40 శాతం వరకు కేవలం హీరో పారితోషికానికే వెచ్చించాల్సి వస్తోందని దిల్ రాజు అన్నారు. అంటే రూ.100 కోట్ల నుంచి రూ.120 కోట్ల వరకు ఒక్క హీరో రెమ్యునరేషన్‌కే వెళ్తోందని పేర్కొన్నారు.

టాలీవుడ్‌లో పెరుగుతున్న నిర్మాణ వ్యయాలకు పరిష్కారంగా బాలీవుడ్ అనుసరిస్తున్న 'ప్రాఫిట్ షేరింగ్ మోడల్'ను పరిశీలించాలని దిల్ రాజు సూచించారు. ప్రస్తుతం హిందీ చిత్రసీమలో పలువురు స్టార్ హీరోలు ముందస్తుగా భారీ పారితోషికాలు తీసుకోవడం కంటే సినిమా లాభాల్లో వాటా పొందే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. ఈ విధానానికి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌ను ఉదాహరణగా పేర్కొన్న దిల్ రాజు, ఒకప్పుడు ఆయన ఒక్కో చిత్రానికి రూ.130 కోట్ల వరకు స్థిర పారితోషికం తీసుకునేవారని, ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని లాభాల భాగస్వామ్య విధానాన్ని ఎంచుకున్నారని చెప్పారు. టాలీవుడ్‌లో కూడా ఇలాంటి వ్యాపార నమూనా అమలైతే నిర్మాణ వ్యయాలు నియంత్రణలోకి రావడంతో పాటు నిర్మాతలపై ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# నబీ 'నాలుగు' వికెట్ల జోరు..



## భారత్-ఏకు స్వల్ప ఆధిక్యం!

**బలగం టీవి, హైదరాబాద్**

శ్రీలంక పర్యటనలో ఉన్న భారత 'ఏ' జట్టు మొదటి అనధికారిక టెస్టు మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. భారత బౌలర్ల సమిష్టి దాడికి ఆతిథ్య శ్రీలంక 'ఏ' జట్టు రోజున్నర రోజుల్లోనే మోకరిల్లింది. రంజీ ట్రోఫీ స్టార్ బౌలర్ అకీబ్ నబీ దార్ (4/58) పేస్ బౌలింగ్ ధాటికి లంక బ్యాటర్లు క్రీజులో ఎక్కువసేపు నిలబడలేకపోయారు. దీంతో శ్రీలంక తన మొదటి ఇన్నింగ్స్‌లో 330 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా భారత 'ఏ' జట్టుకు 128 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. అనంతరం భారీ ఆధిక్యాన్ని నిర్మించే లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే స్వల్ప షాక్ తగిలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో, ఓపెనర్ సాయి సుదర్శన్ (7) వ్యక్తిగత పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ప్రస్తుతం క్రీజులో ఆయుష్ పాండే, దేవ్‌దత్ పడిక్కల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నారు. ఆట ముగిసే సరికి భారత్ స్కోరు 48.

**నబీ వికెట్ల వేట.. ఠాకూర్ మద్దతు**

మూడో రోజు ఆటలో ఓవర్ నైట్ స్కోరు 113/2తో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 'ఏ' జట్టును భారత యువ పేసర్ యశ్ ఠాకూర్ (2/51) మొదట దెబ్బకొట్టాడు. క్రీజులో పాతుకుపోయి అర్ధశతకంతో ఇబ్బంది పెడుతున్న లంక బ్యాటర్ నువనిందు ఫెర్నాండో (84)ను అద్భుత బంతితో ఔట్ చేసి యశ్ ఠాకూర్ వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాత మిడిలార్డర్‌లో అంజల బండార (70) ఒంటరి పోరాటం చేసినా, లోయర్ ఆర్డర్‌ను అకీబ్ నబీ క్లీన్ స్వీప్ చేశాడు. బండారను వెనక్కి పంపిన నబీ.. తోకముడి బ్యాటర్లను చకచకా పెవిలియన్ చేర్చడంతో లంక ఇన్నింగ్స్ 330 పరుగుల వద్ద ముగిసింది.

**తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 'ఏ' భారీ స్కోరు**

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత 'ఏ' జట్టు తొలి ఇన్నింగ్స్‌లో పరుగుల వరద పారించింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (132), ఆయుష్ పాండే (25)లు జట్టుకు ఘనమైన ఆరంభాన్ని ఇచ్చారు. మిడిలార్డర్‌లో షేక్ రషీద్ (63) బాధ్యతాయుతంగా ఆడగా, వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (141 నాటౌట్) సెంచరీతో చెలరేగిపోయాడు. హర్ష్ దూబె (30)తో కలిసి జురెల్ స్కోరును 400 దాటించగా.. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను 452/6 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది.

# 'ఆదర్శ కుటుంబం' రిలీజ్ డేట్ ఖరారు

## అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు వెంకటేష్-త్రివిక్రమ్ చిత్రం

**బలగం టీవి, హైదరాబాద్**

విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆదర్శ కుటుంబం' (ఏకే47) విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. వెంకటేష్ కెరీర్‌లో 77వ చిత్రంగా రూపొందుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ప్రకటనలో "ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న 'ఆదర్శ కుటుంబం' తలుపులు తెరుచుకోబోతున్నాయి" అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.సంగీత దర్శకుడు థమన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పి.ఎస్. వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు.





వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి పూర్తి స్థాయి చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లోనే కాకుండా ట్రేడ్ వర్గాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ కథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం దసరా సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందన్న ఆసక్తి నెలకొంది.

# 'ఇడుపు కాయితం' అర్థమేంటి?

## ప్రియదర్శి సినిమా టైటిల్‌తో తెరపైకి తెలంగాణ పదం.. సోషల్ మీడియాలో చర్చ

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పదాల్లో 'ఇడుపు కాయితం' ఒకటి. యంగ్ హీరో ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి ఇదే టైటిల్‌ను ప్రకటించడంతో ఈ పదం ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. టైటిల్ ప్రకటించిన తర్వాత పలువురు ఈ పదం అర్థం తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతుండగా, మరికొందరు సామాజిక మాధ్యమాల్లో చర్చలు, వాదోపవాదాలకు తెరలేపుతున్నారు.

ప్రియదర్శి హీరోగా రూపొందుతున్న 'ఇడుపు కాయితం' చిత్రాన్ని ఇటీవల అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పూజా కార్యక్రమానికి హాజరై ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడు సుకుమార్, నిర్మాత దిల్‌రాజు తదితరులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రకటన అనంతరం 'ఇడుపు కాయితం' అనే పదంపై ఆసక్తి నెలకొంది. తెలంగాణ ప్రాంతీయ మాండలికంలో 'ఇడుపు కాయితం' అంటే విడాకుల పత్రం లేదా పరస్పర అంగీకారంతో విడిపోతున్నామని రాసుకునే ఒప్పంద




పత్రం అని అర్థం.

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో కోర్టుల ద్వారా విడాకులు తీసుకునే వ్యవస్థ అంతగా అందుబాటులో లేకపోవడంతో, గ్రామ పెద్దల సమక్షంలో ఇరు కుటుంబాలు చర్చించి నిర్ణయం తీసుకునేవారు. భార్యాభర్తలు కలిసి జీవించడం సాధ్యం కాదని భావించినప్పుడు పెద్దల సమక్షంలో ఒక పత్రాన్ని రాసుకుని విడిపోయేవారు. ఆ పత్రాన్నే 'ఇడుపు కాయితం'గా పిలిచేవారని పెద్దలు చెబుతున్నారు.

తెలంగాణ గ్రామీణ సంస్కృతిలో భాగంగా చాలాకాలంగా వినిపిస్తున్న ఈ పదాన్ని కొన్ని ప్రాంతాల్లో 'సోడ్ చిట్టి' లేదా 'చోడ్ చిట్టి' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం కూడా కొన్ని గ్రామాల్లో పరస్పర అంగీకారంతో విడిపోతున్న జంటలు పెద్దల సమక్షంలో ఇలాంటి సంప్రదాయాలను అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లోనూ కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఆచారాలు కనిపించినప్పటికీ, 'ఇడుపు కాయితం' అనే పదం ప్రధానంగా తెలంగాణ మాండలికంలోనే ఎక్కువగా ఉపయోగించబడుతోంది. సినిమా టైటిల్ ప్రకటించిన తర్వాత ఈ పదాన్ని గూగుల్‌లో పెద్దఎత్తున శోధిస్తున్నారని తెలుస్తోంది.

స్థానిక భాషా పదాలను ప్రోత్సహించడం మంచి విషయమని కొందరు అభిప్రాయపడుతుండగా, అందరికీ అర్థం కాని పదాలను సినిమా టైటిళ్లుగా ఎందుకు పెడుతున్నారంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు తెలంగాణ మాండలికానికి చెందిన పదాలను గౌరవించాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీంతో 'ఇడుపు కాయితం' అనే పదం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఐర్లాండ్ 'సంచలనం'.. విండీస్‌కు షాక్!

## మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఐరిష్ జట్టు చరిత్రాత్మక విజయం
## మాజీ ఛాంపియన్ సెమీస్ ఆశలు సంక్లిష్టం
## ప్రెండెర్గాస్ట్ (63) అర్ధశతక గర్జన

**బలగం టీవి, హైదరాబాద్**




టోర్నీ నుంచి ముందే నిష్క్రమించినా.. పోతూ పోతూ ఐర్లాండ్ మహిళల జట్టు టోర్నీలోనే అతిపెద్ద సంచలనానికి తెరలేపింది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠ పోరులో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌కు ఐర్లాండ్ కోలుకోలేని షాకిచ్చింది. శుక్రవారం భారత జట్టుపై తమ దేశ పురుషుల జట్టు సాధించిన చరిత్రాత్మక విజయాన్నే స్ఫూర్తిగా తీసుకున్న ఐరిష్ వనితలు.. శనివారం నాటి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో బలమైన విండీస్‌ను చిత్తు చేశారు. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి.

**లక్ విండీస్‌ది.. ఆట ఐర్లాండ్‌ది!**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్.. ఐరిష్ బౌలర్ల కట్టుదిట్టమైన దాడికి తలవంచింది. తొలి ఓవర్ ఆఖరి బంతికే ఓపెనర్ క్వియానా జోసెఫ్(8)ను పెవిలియన్ పంపి ఐర్లాండ్ ముందంజ వేసింది. ఆ తర్వాత క్యాంప్‌బెల్ (4) కూడా త్వరగానే నిష్క్రమించింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్(22), చినెల్లె హెన్రీ (27), డియాండ్ర డాటిన్(21) కాసేపు పోరాడినా విండీస్ హిట్టర్లు బ్యాట్ ఝులిపించలేకపోయారు. దీంతో వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో 128 పరుగులకే పరిమితమైంది. ఐరిష్ బౌలర్లలో ఐమీ మగిరీ, కార ముర్రే చెరో రెండు వికెట్లతో విండీస్ నడుము విరిచారు.

**ప్రెండెర్గాస్ట్ అర్ధశతక విన్యాసం**

129 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఓపెనర్లు దూకుడుగా ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. గాబి లెవిస్(9) త్వరగానే ఔటైనా.. అమీ హంటర్(28)కు జతకలిసిన ఒర్లా ప్రెండెర్గాస్ట్(63) విండీస్ స్పిన్నర్లను ధీటుగా ఎదుర్కొంది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 62 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి గెలుపు పునాది వేశారు. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ విండీస్ బౌలర్లను విసిగించారు.

మునిసర్ ఓవర్లో బౌండరీతో ప్రెండెర్గాస్ట్ తన అర్ధ శతకాన్ని పూర్తి చేసుకుంది. ఆ తర్వాత భారీ షాట్‌కు ప్రయత్నించి డాటిన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. చివర్లో రెబెక్కా స్టోకెల్(16 నాటౌట్) ఒత్తిడికి లోనవ్వకుండా ఆడి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించింది.

**స్కోరు బోర్డు వివరాలు**

వెస్టిండీస్ మహిళల జట్టు: 128/సమగ్రం (హెన్రీ 27, మాథ్యూస్ 22; ఐమీ మగిరీ 2/జడ్, కార ముర్రే 2/జడ్)

ఐర్లాండ్ మహిళల జట్టు: 129/4 (ప్రెండెర్గాస్ట్ 63, అమీ హంటర్ 28; రెబెక్కా స్టోకెల్ 16 నాటౌట్)

ఫలితం: ఐర్లాండ్‌కు 6 వికెట్ల తేడాతో ఘన విజయం.

**శ్రీలంక అవుట్.. విండీస్ వెయిటింగ్!**

ఐర్లాండ్ సాధించిన ఈ చారిత్రాత్మక విజయంతో గ్రూప్-2 లో సెమీస్ రేస్ రసవత్తరంగా మారింది. ఐర్లాండ్ గెలవడంతో సెమీస్ ఆశలు పెట్టుకున్న శ్రీలంక అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక నాలుగో విజయంతో సులువుగా సెమీస్ చేరాలనుకున్న కరీబియన్ జట్టు (వెస్టిండీస్), ఇప్పుడు లార్డ్స్ మైదానంలో జరగబోయే ఇంగ్లండ్, న్యూజిలాండ్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే న్యూజిలాండ్ నేరుగా సెమీస్ చేరుకుంటుంది.

# అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు..

**బలగం టీవి, హైదరాబాద్**




ఐర్లాండ్ పర్యటనను భారత జట్టు ఓటమితో ప్రారంభించింది. శుక్రవారం జరిగిన తొలి టీ20లో సమష్టిగా విఫలమైన టీమిండియా 34 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 148 పరుగులకే ఆలౌటై పరాజయాన్ని చవిచూసింది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ మినహా మిగతా ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ శర్మ వేగవంతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకునే ప్రయత్నం చేసినప్పటికీ, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు.ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ నమోదు చేసినట్లు తొలుత ప్రకటించినా, అనంతరం స్కోరింగ్ సవరణ కారణంగా అది రద్దైంది. ఐర్లాండ్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ వేసిన ఎనిమిదో ఓవర్‌లో సింగిల్ తీసిన అభిషేక్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసినట్లు స్కోర్‌బోర్డు చూపించింది. దీంతో అభిషేక్‌తో పాటు భారత ఆటగాళ్లు కూడా సంబరాలు జరుపుకున్నారు.అయితే రెండో ఓవర్‌లో నమోదైన ఒక పరుగును అనంతరం లెగ్‌బైగా సవరించడంతో అభిషేక్ వ్యక్తిగత స్కోరు 50 నుంచి 49 పరుగులకు తగ్గింది. ఐర్లాండ్ పేసర్ జయ్ మూంద్రా వేసిన ఓ బంతిని షార్ట్ ఫైన్‌లెగ్ దిశగా ఆడిన అభిషేక్ సింగిల్ తీసుకున్నాడు. తొలుత దానిని బ్యాట్‌కు తగిలిన పరుగుగా నమోదు చేసిన అంపైర్లు, తర్వాత దానిని లెగ్‌బైగా సవరించారు. దీంతో అతని అర్ధ సెంచరీ అధికారికంగా నమోదు కాలేదు.

లియామ్ మెక్‌కార్తీ బౌలింగ్‌లో డీప్ మిడ్‌వికెట్‌లో క్యాచ్ ఇచ్చి అభిషేక్ వెనుదిరగడంతో భారత్ పతనం ప్రారంభమైంది. సంజూ శాంసన్ (5), ఇషాన్ కిషన్ (1), శ్రేయస్ అయ్యర్ (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరగా, తిలక్ వర్మ (19), వాషింగ్టన్ సుందర్ (9), శివమ్ దూబే (25) కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు.ఐర్లాండ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు సాధిస్తూ భారత బ్యాటింగ్ లైనప్‌ను కట్టడి చేశారు. ఈ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై ఐర్లాండ్ తొలిసారి విజయం సాధించిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఆదివారం జరగనుంది.

# డకెట్ సెంచరీ వృథా.. ఇంగ్లండ్‌పై కివీస్ పైచేయి

## నాథన్ స్మిత్, ఫౌల్క్స్ ధాటికి 354 పరుగులకే ఆలౌట్

**బలగం టీవి, హైదరాబాద్**




నాటింగ్‌హమ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో ఇంగ్లండ్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని కోల్పోయింది. ఓపెనర్ బెన్ డకెట్ శతకంతో జట్టును ఆదుకున్నప్పటికీ, న్యూజిలాండ్ పేసర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆతిథ్య జట్టును 354 పరుగులకే కట్టడి చేశారు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో కివీస్‌కు 84 పరుగుల ఆధిక్యం లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. విలియం ఓ రూర్కీ, నాథన్ స్మిత్‌లు నిప్పులు చెరిగే బౌలింగ్‌తో తొలి సెషన్‌లోనే నాలుగు వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టారు.

అయితే ఓపెనర్ బెన్ డకెట్ (113) దూకుడుగా ఆడుతూ శతకం నమోదు చేశాడు. జాకబ్ బెథెల్ (74) కూడా అర్ధశతకంతో రాణించడంతో ఇంగ్లండ్ పెద్ద స్కోరు దిశగా సాగినట్లు కనిపించింది. కానీ న్యూజిలాండ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొడుతూ మ్యాచ్‌పై పట్టు సాధించారు. మిడిలార్డర్‌లో హ్యారీ బ్రూక్ (58) పోరాడగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ (15) నిరాశపరిచాడు. అట్కిన్సన్ (23) కొంతసేపు ప్రతిఘటించినప్పటికీ, జోష్ టంగ్ (2)ను జకారీ ఫౌల్క్స్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. న్యూజిలాండ్ బౌలర్లలో నాథన్ స్మిత్ నాలుగు వికెట్లు పడగొట్టగా, జకారీ ఫౌల్క్స్ మూడు, విలియం ఓ రూర్కీ మూడు వికెట్లు సాధించారు. అంతకుముందు కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ (151), డెవాన్ కాన్వే (157) అద్భుత శతకాలతో జట్టుకు 438 పరుగుల భారీ స్కోరు అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగుల ఆధిక్యం సాధించిన న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌ను టీ విరామం అనంతరం ప్రారంభించనుంది. మ్యాచ్‌లో ఇప్పటికే ఆధిక్యం సాధించిన కివీస్, రెండో ఇన్నింగ్స్‌లో భారీ లక్ష్యాన్ని నిర్దేశించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది.